# ముద్ర విలేజ్ అసిస్టెంట్స్ విధివిధానాలు

**మా**నవ జాతి ఆకృతికి ప్రకృతి ఓ రూపం నివ్వగా...నాటి ఆదిమ మానవుడు రాతి యుగంతో కుస్తీ పడగా... నేటి ఆధునిక మానవుడు రాకెట్ యుగంతో పోటీ పడుతున్నాడు. మానవ జీవన పరిణామక్రమంలో భాగంగా మొదట నాటి ప్రజలు వస్తు మార్పిడి పద్ధతి ద్వారా జీవన విధానాన్ని కొనసాగించారు. ఆ తరువాత ధనం ద్వారా అంటే... నగదు ద్వారా అన్ని రకాల కార్యక్రమాలు ముడిపడేవిధంగా పరిస్థితులు మారిపోయాయి. ఒక ఊరిలో ఎవరో ఒకరు ఆసామి లేదా భూస్వామి ధనవంతుడు వుంటే.... అతని నుంచి అప్పు తీసుకొని....అతనికే మొత్తం నాటి రైతులు అతడు చెప్పిన ధరకు మొత్తం తమ పంట ఉత్పత్తులు అమ్మేవారు. ఆ తరువాత రాను రాను ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. కొంతమంది వ్యక్తులు ఓ సంఘం కింద ఏర్పడి... ఆ సంఘం ద్వారా తమ అవసరాలకు ఒక్కొక్కరు కొంత కొంత అన్నట్లుగా తమ దగ్గర వున్న కొద్దిపాటి ధనాన్ని పోగు చేసుకొని తమ అవసరాలకు వాడుకుంటూ వచ్చారు. అలా... ఏర్పడిన సంఘాలే ఆ తరువాత సహకార సంఘాలుగా అవతరించాయి. బ్యాంకులంటే ఏమిటో ప్రజలకు తెలియని రోజులలోనే సహకార సంఘాలు ఆవిర్భవించాయి. బ్రిటీష్ ప్రభుత్వం మొదట భారతదేశంలో 1904లోనే సహకార సంఘాలకు చట్టభద్రత కల్పిస్తూ సహకార చట్టాన్ని తీసుకువచ్చింది. తరువాత సహకార సంఘాలు అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చాయి. మొదటి ప్రధాని నెహ్రూ హయాంలో ఇవి ఉచ్ఛ స్థితికి చేరాయి. ఈ మధ్య రెండు మూడు దశాబ్దాల పాటు భారతదేశంలో సహకార వ్యవస్థలు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నాయి. ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ మళ్లీ సహకార వ్యవస్థకు జవసత్వాలు తీసుకొస్తున్న విధానంలో భాగంగా నేరుగా సహకార రంగానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు. సెంట్రల్ కో-ఆపరేటివ్ యాక్ట్-2002 కింద ఏర్పడిన జాతీయ సహకార సంఘాలలో **ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్** ఒకటి. ఇది 2017 ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందింది. ఈ నాలుగు సంవత్సరాలలో ఏ కో-ఆపరేటివ్ సొసైటీకి మరే విధమైన కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు రాని గుర్తింపు ఈ సొసైటీకి వచ్చింది. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో సరాసరి 300 బ్రాంచులతో ఇంచుమించు 2000 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇంకా ఈ సొసైటీ ఆధ్వర్యంలో కొన్ని చోట్ల మార్ట్‌లు (సూపర్ బజార్లు), ఫర్టిలైజర్స్ షాపులు, ట్రైనింగ్ సెంటర్లు నడుస్తున్నాయి. కొన్ని చిన్నతరహా పరిశ్రమలు కూడా నడుస్తున్నాయి. త్వరలో అనేక చోట్ల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కాబోతున్నాయి. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాలనందు ఎ.పి.ఐ.ఐ.సి. ఎస్టేట్లనందు ముద్ర ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణానికి స్థలాలు కొనడమైనది. తెలంగాణలో ఇదేవిధమైన యూనిట్ల నిర్మాణానికి కొన్ని ప్రైవేట్ స్థలాలు కొనడమైనది. ముఖ్యంగా సిద్ధిపేట హైవేలో బెజ్జంకి క్రాస్ రోడ్ వద్ద కొన్న మూడెకరాల స్థలంనందు ఏడు కోట్లతో స్పెషల్ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కాబోతున్నది. దేశవ్యాప్తంగా త్వరలో ముద్ర ఆధ్వర్యంలో అనేక మార్కెటింగ్ కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా ప్రతి గ్రామం నందు విస్తరించి వున్న **'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'** కూలీలకు ఈ సొసైటీలో సభ్యత్వం కల్పించి అనేక రకాల సౌకర్యాలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించడమైనది. ఆ ఉపాధి హామీ పథకం కూలీల (జాబ్‌కార్డ్ హోల్డర్స్)ను సొసైటీలో సభ్యులుగా చేర్పించి వారిని పొదుపులనందు భాగస్వాములను చేపించి వారు ఇంకా ఆర్థిక స్వావలంబన పొందడానికి ఈ సొసైటీ తరపున చేయూత నివ్వడానికి సొసైటీకి, ఆ ఉపాధి హామీ పథకం కూలీలకు సంధానకర్తలుగా పనిచేసేవారే ఈ **'ముద్ర విలేజ్ అసిస్టెంట్లు'.**

**ఎంపిక విధానం :** పదవ తరగతి పాసైన యువతీ యువకులు 18 సం॥రాలు పైబడి 43 సం॥రాల లోపు వున్నవాళ్లు ఈ వెబ్‌సైట్ నందలి **'విలేజ్ అసిస్టెంట్ అప్లికేషన్'** డౌన్‌లోడ్ చేసుకొని సొసైటీ నిబంధనల మేరకు ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరున రూ.1300/-లు డి.డి.తీసి భర్తీ చేసిన అప్లికేషన్‌కు అతికించి పంపించవలెను. లేదా సొసైటీ అకౌంట్లనందు రూ.1300/-లు డిపాజిట్ చేసి ఆ కౌంటర్‌స్లిప్‌ను అప్లికేషన్‌కు జతచేయవలెను. దరఖాస్తుదారులందరికీ... **'సహకార భారతం'** అనే పుస్తకం పంపించబడును. అందులోని సమాచారాన్ని పూర్తిగా చదివి ఆ పుస్తకంతో పాటు పంపిన ప్రశ్నపత్రానికి అనుగుణంగా జవాబులు పోస్టల్ ద్వారా పంపించవలెను. **దరఖాస్తులు మాకు చేరడానికి ఆఖరు తేది : 15-09-2021.** వీరందరికీ 25-09-2021లోగా సహకార భారతం పుస్తకం, ప్రశ్నపత్రం, ఇతరత్రా

(Contd...Pg.2)

ప్రింటెడ్ మెటీరియల్ వారి చిరునామాకు రిజిష్టర్ పోస్ట్ లేదా కొరయర్ ద్వారా పంపించబడును. **ప్రశ్నలకు జవాబులు 10-10-2021 లోగా మాకు చేరాలి.** వచ్చిన జవాబులను దిద్ది ఎంపికైనవారి జాబితాను నవంబర్ మొదటి వారంలో విడుదల చేయనున్నాము. ఎంపికైనవారు డిసెంబర్ 1వ తేదీ నుంచి సొసైటీ నిబంధనలు పాటించి విధులలో చేరవలసి వుంటుంది. ఎనిమిది వేలు గౌరవ వేతనంతో పాటు టార్గెట్ పూర్తి చేసిన వారికి అదనపు అలవెన్సులు వుంటాయి. ఇంకా ఇన్సెంటివ్స్‌కూడా వుంటాయి. ఇందులో విధులలో చేరి సంవత్సరం సీనియారిటీ సాధించినవారికి పర్సనల్ లోన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడమైనది. పూర్తిగా మెరిట్ మీద ఎంపిక చేయబోతున్నాము.

**నోట్ :** గతంలో ఇదే ముద్ర తరపున నోటిఫికేషన్లు ఇచ్చి బ్రాంచులనందు మేనేజర్లుగా, అకౌంటెంట్లుగా, ఫీల్డ్ ఆఫీసర్లుగా అవకాశాలు కల్పించడమైనది. మరికొందరికి మార్కెటింగ్ సూపర్‌వైజర్లుగా, మార్కెటింగ్ మేనేజర్లుగా కూడా అవకాశం కల్పించడమైనది. వీరి చేతికి సొసైటీకి సంబంధించిన నిధులు అప్పగిస్తున్నందున సొసైటీ ఆర్థిక భద్రత కొరకు డిపాజిట్ తీసుకొని వారికి వారి భద్రత కొరకు బాండ్లు ఇవ్వడమైనది. అయితే.... ఈ విలేజ్ అసిస్టెంట్లకు ఏమాత్రం డిపాజిట్లు తీసుకోవడం జరగదని చెప్పడమైనది. వీరు అప్లికేషన్‌తో పాటు చెల్లిస్తున్న రూ.1300/-లలో సభ్యత్వం మరియు ఇతరత్రా సర్వీసింగ్ ఫీజుల కింద 300 రూపాయలు మినహాయించుకొని వెయ్యి రూపాయలను రెండు షేర్ల కింద భావించి ఆ వెయ్యి రూపాయలను డివిడెండ్‌తో కలిపి ఏడాది తరువాత ఇవ్వడం జరుగుతుందని తెలపడమైనది. ఈ వెయ్యి రూపాయలకు వెంటనే ముద్ర సొసైటీ పాస్ బుక్ పంపించడం జరుగుతుంది. స్వంత గ్రామంలో ఉద్యోగం వస్తున్నందున ఆకాశమే హద్దుగా భావించి అనేకమంది యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఆంధ్రప్రదేశ్‌లో 21843 గ్రామపంచాయితీలు వున్నందున మేజర్ పంచాయితీలకు ఇద్దరిని నియమించబోతున్నందున ఈ రాష్ట్రంలో సరాసరి 23 వేల మందికి అవకాశం కల్పించబోతున్నాము. తెలంగాణలో 12765 గ్రామ పంచాయితీలు వున్నందున ఇక్కడ ఇంచుమించు 14 వేల మందికి అవకాశం కల్పించబోతున్నాము. ఇలా... రెండు తెలుగు రాష్ట్రాలలో 37 వేల మంది గ్రామీణ వెలుగు కిరణాలకు ముద్ర తరపున ఓ స్థాయి ఉద్యోగం రాబోతున్నదని తెలియజేయడమైనది.

**స్పెషల్ నోట్ :** రెండు సంవత్సరాలు సీనియారిటీ ఏర్పడిన తరువాత సొసైటీ నిబంధనల మేరకు ఈ ఉద్యోగులను పర్మనెంట్ ఉద్యోగులుగా (చట్టభద్రత ఉద్యోగులుగా) పరిగణించడం జరుగుతుంది.

## సొసైటీ బ్యాంక్ అకౌంట్ల వివరాలు :

(1) Mudra Agriculture & Skill Development Multi State Co-operative Society Ltd.
Axis Bank, Nallakunta Branch, A/c : 918020102810176 IFSC CODE : UTIB0001381

(2) Mudra Agriculture & Skill Development Multi State Co-operative Society Ltd.
ICICI Bank, Ghatkesar Branch, A/c No.:179305005011 IFSC CODE : ICIC0001793

(3) Mudra Agriculture & Skill Development Multi State Co-operative Society Ltd.
Telangana Grameena Bank, A/c :79037568500 IFSC CODE : SBIN0RRDCGB

(4) Mudra Agriculture & Skill Development Multi State Co-operative Society Ltd.
IDFC Bank, Somajiguda Branch A/c : 10036097155 IFSC CODE : IDFB0080204

**Phone pay / Google Pay** ద్వారా పంపించవలసిన ఫోన్ నెం. **9989818212**

**ఇతర సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9440246557, 6302504845, 9182964972, 6281059310 6281999782**

SMS లు పంపించవలసిన ఫోన్ నెంబర్ : **8498055695.**

**భర్తీ చేసిన అప్లికేషన్లు పంపించవలసిన చిరునామా :** Chairman, Mudra Agriculture & Skill Development Multi State Co-operative Society Ltd. 15/A, 3-4-757/22, APHB Building, Near Raghavendra Swamy Temple, Barkatpura, Hyderabad, Telangana - 500 027. E-mail : masdmscs1273@gmail.com

**- HR Dept.**